APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | శుక్రవారం | 27 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 199 | పేజీలు : 12 | వెల : 5/-



## జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

2లో


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

96765 49223

నంబర్‌లో సంప్రదించగలరు.


-ఎడిటర్



## మిష్టర్ సీఎం..

- ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ భేటీ
- నేడు సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్
- యుద్ధం పరిణామాలపై చర్చించే ఛాన్స్

2లో



పార్టీ మారిన దొంగలకు

## తప్పని ముప్పు

- కడియం, సంజయ్‌పై విచారణ
- విచారణ ఏప్రిల్ 16కు వాయిదా

2లో



## తెలంగాణ ప్రజా జాగృతి

- కవిత కొత్త పార్టీ పేరు ఖరారు
- నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన
- రాజకీయ నిర్ణయాలు ప్రకటించే అవకాశం

2లో

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు!

- ప్రభుత్వంపై మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు
- మైక్ కట్ చేసి నిజాలు దాస్తున్నారని మండిపాటు
- ఆస్పత్రుల నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం
- బీఆర్ఎస్ ప్రారంభించిందనే కక్ష సాధింపులు




**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు

మిగతా 2వ పేజీలో...

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

- రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ తీర్మానం
- 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటు
- వడ్డెర సంఘాలకు ఖనిజలీజులు
- ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ



**అమరావతి, నీలగిరివార్త :**

రాజధాని అమరావతి అంశంపై ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగిస్తూ, దానికి పూర్తిస్థాయిలో చట్టబద్ధత కల్పించేలా మంత్రివర్గం కీలక తీర్మానం చేసింది. గత కొంతకాలంగా సాగుతున్న న్యాయ, పరిపాలన పరమైన చిక్కులను తొలగించి, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, పాలనపరమైన అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన

మిగతా 2వ పేజీలో...






# అలనాటి పెండ్లి.. అలరారు భక్తి

## నేడే సీతారాముల కల్యాణ మహోత్సవం

- శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం
- భద్రాద్రిలో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
- రామ భక్తులకు సకల సౌకర్యాల కల్పన
- హాజరుకానున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా కల్యాణోత్సవాలు
- పలు ఆలయాల్లో వేడుకలకు సన్నద్ధం
- హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర
- రామనామంతో తరించనున్న భక్తులు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

యుగపురుషుడు, శ్రీరాముడి కల్యాణ మహోత్సవానికి గడియలు రానే వచ్చాయి. త్రేతాయుగంలో జరిగిన లోక కల్యాణం కలియుగంలో సీతారాముల వివాహ వేడుకలు ఆనవాయితీగా వస్తున్నాయి. ఈ సారి కూడా శ్రీరామనవమి వేడుకలకు సమయం ఆసన్నమైంది. శుక్రవారం సీతాసమేత శ్రీరాముడి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వివిధ ఆలయాల్లో ఈ ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. తెలంగాణలో భద్రాద్రిలో కొలువుదీరిన శ్రీసీతారాముల ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం జరిపించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. శుక్రవారం భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామి వారి కళ్యాణం జరగనుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పరిశీలించారు. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరఫున ఘనంగా

మిగతా 2వ పేజీలో...



## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

- శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
- పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు

2లో

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

- టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం
- 13 మంది ప్రయాణికులు సజీవ దహనం
- పలువురికి తీవ్ర గాయాలు



**మార్కాపురం, నీలగిరివార్త :**

మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనాస్థలంలో సహా-యక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. బస్సు తెలంగాణలోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో

మిగతా 2వ పేజీలో...

# ఆటాడుకుందాం!


- ఎమ్మెల్యేలకు ఆటల పోటీలు
- 28, 29 తేదీల్లో నిర్వహణ
- మంత్రులు జూపల్లి, శ్రీహరి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో విద్యార్థులు యువకులు అన్ని వర్గాలకు క్రీడల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా శాసన సభ్యుల క్రీడోత్సవాలు నిర్వహించబోతున్నామని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి లు తెలిపారు. ఈనెల 28 29 తేదీల్లో జరగబోయే శాసనసభ్యులు శాసనమండలి సభ్యుల క్రీడా పోటీలు మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 నిర్వహణ సన్నాహక సమావేశం అసెంబ్లీలోని కమిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనునిత్యం రాజకీయాల్లో బిజీ ఉండే శాసన సభ్యులు శాసనమండలి సభ్యులకు ఈ క్రీడా పోటీలు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని క్రీడల పట్ల అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పోటీలు మొట్టమొదటి సారిగా నిర్వహించబోతున్నామని, పార్టీలబేధ భావాలు పక్కనపెట్టి శాసనసభ్యులు అందరూ ఈ క్రీడల్లో పాల్గొన్న పోతున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి వయసుల వారికి క్రీడల పట్ల అవగాహన కల్పించేందుకు

మిగతా 2వ పేజీలో...



## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక
- చర్చలకు అవకాశం లేదని ఇరాన్ సవాల్

2లో

# ఇంటిగ్రేటెడ్ భూభారతి!

- ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ప్రారంభం
- సర్వే, రిజిస్ట్రేషన్ ఒకే గొడుగు కిందకు
- ఒక్క క్లిక్‌తో సమస్త భూ సమాచారం
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతా 2వ పేజీలో...



## ఆన్‌లైన్ మోసాలు

- గేమింగ్, బెట్టింగ్ పేరుతో డబ్బు దోపిడీ
- ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

2లో

## మద్యం మత్తులో డ్రైవింగ్

కారు ఢీకొని పలువురికి గాయాలు

2లో

# ఎంఎంటీఎస్ సేవలు మెరుగుపడాలి

- స్వీయ ఆదాయ వనరులు పెంచుకోవాలి
- స్టేషన్ల వద్దకు ఆర్టీసీ సర్వీసులు పొడిగించాలి
- సీఎం రేవంత్ రెడ్డి సూచనలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంఎంటీఎస్‌లో ఏటికేడు ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమంతప్పకుండా సమయపాలన పాటిస్తూ సర్వీసులు నడపాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉన్నందున అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవ-సరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త
శుక్రవారం
27 మార్చి 2026

# పార్టీ మారిన దొంగలకు తప్పని ముప్పు

**కడియం, సంజయ్‌పై విచారణ.. విచారణ ఏప్రిల్ 16కు వాయిదా**



**హైదరాబాద్, నీలగిరివార్త :** పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# వందేభారత్‌లో పురుగుల భోజనం

**ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు**



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది. రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్లు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.

# తెలంగాణ ప్రజా జాగృతి


**నేడు నిజామాబాద్ వేదికగా ప్రకటన**



**నిజామాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తూ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన సొంత రాజకీయ పార్టీని ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. తన రాజకీయ ప్రస్థానానికి పునాది వేసిన నిజామాబాద్ వేదికగానే ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించబోతున్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించే అధికారిక సమావేశంలో 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో కొత్త పార్టీని ఆమె ప్రకటించనున్నారు. పార్టీ ఆవిర్భావ వేడుక తేదీని కూడా అదే వేదిక నుంచి వెల్లడించేందుకు సర్వం సిద్ధమైంది. రాబోయే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జెండా, అజెండా, పార్టీ గుర్తును ప్రజల ముందుకు తీసుకురావాలని కవిత భావిస్తున్నారు. ఈ పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పెద్ద ఎత్తున చేరికలు ఉండేలా ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. కేవలం పార్టీ ప్రకటనకే పరిమితం కాకుండా, కవిత రాబోయే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే అంశంపై కూడా ఈ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గతంలో నిజామాబాద్ ఎంపీగా ఐదేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండటంతో, అదే పార్లమెంట్ పరిధిలోని బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె బరిలోకి దిగుతారని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. కవిత ఈ కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలో ఒక్కసారిగా గుబులు మొదలైంది. ముఖ్యంగా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ వంటి నేతలు కవిత నిర్ణయంతో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. కవిత వెంట ఎంతమంది కీలక నేతలు నడుస్తారు, ఎంతమంది మాజీ ఎమ్మెల్యేలు ఆమె పార్టీలో చేరతారనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగే లక్ష్యంతో వస్తున్న ఈ కొత్త పార్టీ, భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

# ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలు

**ముఠాను అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**



**హైదరాబాద్, నీలగిరివార్త:** ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేశ్ వెంకట్ రామన్, అభిషేక్, విలియమ్స్, మస్కీత్ శర్మ ముఠాగా ఏర్పడి రూ.26 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నకిలీ పేమెంట్ గేట్‌వేలను నిందితులు తయారు చేసినట్లు విచారణలో వెల్లడైంది. యూపీఐ, ఐఎంపీఎస్ కార్డ్ ట్రాన్సాక్షన్ల ద్వారా డబ్బులు మళ్లించినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. ప్రతి లావాదేవీపై 2 శాతం నుంచి 5శాతం వరకు కమిషన్ వసూలు చేసినట్లు గుర్తించారు. ఫేక్ కంపెనీల పేర్లతో మ్యూల్ ఖాతాలు సృష్టించి, నగదు లావాదేవీలు జరిపినట్లు గుర్తించారు. సూర్యోదయ ఫిన్‌టెక్ ద్వారా పేమెంట్ గేట్‌వే సేవలు వినియోగించినట్లు ఆధారాలు సేకరించారు. నిందితుల నుంచి 4 ల్యాప్‌టాప్‌లు, 6 మొబైల్స్, 9 చెక్‌బుక్‌లు, రూ.6.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరికొంత మంది నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్

**కారు ఢీకొని పలువురికి గాయాలు**

**కామారెడ్డి, నీలగిరివార్త :** మద్యం మత్తులో ఒక వ్యక్తి కారును రాంగ్ రూట్‌లో నడిపి.. పలువురు గాయపడేందుకు కారణమయ్యాడు. స్థానికులు అతడిని పోలీసులకు అప్పగించారు. అతడిపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కామారెడ్డి కొత్త బస్టాండ్ రోడ్డులో గురువారం ఉదయం కారును రాంగ్‌రూట్‌లో నడిపి డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. స్థానిక జయ ఆసుపత్రి ముందు నిలిపి ఉంచిన వాహనాలను తన కారుతో ఢీ కొట్టాడు. అనంతరం బైక్‌పై వెళ్తున్న జంటను ఢీ కొట్టి.. పార్క్ చేసిన మూడు బైక్‌పైకి కారును వేగంగా నడిపాడు. అలాగే రెడ్డి టిఫిన్ సెంటర్ వద్ద ఆగి ఉన్న అంబులెన్స్‌ను సైతం ఢీకొట్టాడు. దాంతో కారువేగం తగ్గింది. ఈ ఘటనలో గాయపడిన వారిని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని పోలీసులకు బాధితులు విజ్ఞప్తి చేశారు.

# ఆటాడుకుందాం!

మొదటిపేజీ తరువాయి..



ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇందు కోసం శాసనసభ సచివాలయము తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మరియు రాష్ట్ర సాంస్కృతిక శాఖ తోపాటు వివిధ శాఖల సమన్వయంతో శాసనసభ్యులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో శాసనమండలి విప్ అద్దంకి దయాకర్ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ యశస్విని రెడ్డి , పాల్వాయి హరీష్ రావు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ రావు భాను ప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి శాసనమండలి కార్యదర్శి నరసింహచార్యులు శాసనసభ కార్యదర్శి ఆర్ తిరుపతి వివిధ క్రీడా వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటి ఎడిషన్ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2026 ప్రారంభ వేడుకలు ఎల్బీ స్టేడియంలో 28వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు ప్రారంభమవుతాయని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తోపాటు ఉభయ సభల వివిధ పక్ష నేతలు విప్ లు అన్ని పార్టీల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.

# లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

- శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ
- పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి
- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక

**వాషింగ్టన్ :**

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం



తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది (ఎసజీని జా ఇఁనీన్గా÷తిఇఃబి). ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

# అలనాటి పెండ్లి.. అలరారు భక్తి

మొదటిపేజీ తరువాయి..

స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

**హైదరాబాద్‌లో శోభాయాత్ర**

శ్రీరామనవమి శోభాయాత్ర సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.



**భద్రాచలం అభివృద్ధికి రూ.586 కోట్లు**

శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి..

చట్టం 2014 లోని సెక్షన్-5ను సవరించాల్సిందిగా మంత్రివర్గం తీర్మానం చేసింది. కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతే కాకుండా నీరుకొండలో ఎస్ఆర్ఎం వర్సి టీ, 60 మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాల నిర్మాణానికి క్యాబినెట్ అను మతి ఇచ్చింది. అలాగే రాష్ట్రంలో 96 జూనియర్, సీనియర్ సివిల్ జడ్జిల కోర్టుల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. వడ్డెర సంఘాలకు ప్రాధాన్యక్రమంలో ఖనిజ లీజుల కేటాయింపులపై చర్చించారు. ఖనిజ లీజుల కేటాయింపులో ప్రీమియం, సీనరేజ్ ఫీజుల్లో 50శాతం రాయితీ ఇవ్వనున్నారు. కుప్పం బాలికల పాఠశాలలో పీఈటీ, నర్సు, రికార్డు అసిస్టెంట్ పోస్టుల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ చేసింది. జలవనరుల శాఖలో వివిధ ప్రాజెక్టుల ఆధునికీకరణ, మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చారు. వివిధ సంస్థలకు భూ కేటాయింపు లపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి వర్గం నిర్ణయించింది. కొత్త రాజధానిగా సీఆర్డీఏ చట్టం పరిధిలోని అమరావతి పేరు చేర్చాలని క్యాబినెట్ తీర్మానించింది. 28న అసెంబ్లీలో 4 గంటల పాటు చర్చించి తీర్మానించాలని నిర్ణయించింది. రాజధాని



చరిత్రను ప్రజలకు తెలియ జేయాలని సీఎం సూచించారు. క్యాబినెట్ సమావేశంలో భాగంగా విద్యుత్ వ్యవస్థపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏప్రిల్ 5 నుంచి 14 లోపు ప్రతి నియోజకవర్గంలో 2 వేల చొప్పున సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. పీఎం కుసుమ్ ద్వారా పవర్ లాస్‌లు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల్ని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాంకేతికత అందిపుచ్చుకుంటూ సంస్కరణలు తీసుకొస్తూ విద్యుత్‌శాఖ ముందుకెళ్లాలని సూచించారు. ఆదాయంలో 99శాతం జీతాలకే సరిపోతోంది. కేంద్ర సాయం అప్పులు, వడ్డీలు కట్టేందుకే సరిపోతోంది. క్లిష్టపరిస్థితుల్లోనూ సంక్షేమం అందిస్తూ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్ర పథకాలను ఎక్కువగా మనం ఉపయోగించుకుంటున్నాం. ఈ పార్లమెంట్ భేటీలోనే రాజధానిగా అమరావతి చట్టబద్ధత సవరణ బిల్లు పెడతారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

బయటప డ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర



విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. బస్సు ప్రమాదంపై మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.

# నేడు సీఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించను న్నట్లు సమాచారం. అదేవిధంగా ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ



సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది.


# ఇంటిగ్రేటెడ్ భూభారతి!

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు.

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు!

మొదటిపేజీ తరువాయి..



ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది.జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

**అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వం**



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# ఎంఎంటీఎస్ సేవలు మెరుగుపడాలి

మొదటిపేజీ తరువాయి..

ఎం ఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని సీఎం తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెం చుకునేందుకు ప్రయత్నించాలని అధికారు లకు సీఎం సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు.. వసతులు మెరుగుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సెక్రటరీ జయేష్ రంజన్, ఆర్ అండ్ బీ వికాస్ రాజ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శుక్రవారం
27.03.2026


## శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపిక

### - అగస్త్య ఫౌండేషన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అగస్త్య ఫౌండేషన్ మరియు ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండియా కా మూన్షాట్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 59 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్లోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సందర్శనకు ఎంపిక కాగా అట్టి విద్యార్థుల్లో భాగంగా వేములవాడ పట్టణంలోని పీఎం శ్రీ గర్ల్స్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఎం చరణ్ తేజ ,ఎస్ శివతేజ, ఎన్ రవితేజ ,జీ మణిశంకర్ ,గైడ్ టీచర్ శ్రీమతి చక్రపాణి అరుంధతి, ఆధ్వర్యంలో గురువారం రోజున సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ను సందర్శించారు ఈ పర్యటనలో వారు అంతరిక్ష పరిశోధన సాంకేతిక పురోగతిని ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రీహరికోటకు ఎంపికై స్పేస్ సెంటర్ సందర్శనకు వెళ్ళినందుకుగాను జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి జిల్లా సైన్స్ అధికారి శ్రీ దేవయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను గైడ్ టీచర్ ను అభినందించారు.



## ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరం

### - 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు తమ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎటువంటి అంటూవ్యాధులు మనకు ప్రబలే అవకాశాలు ఉండవని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు కురుమవాడలోని అన్న మిత్ర శ్రీ బాలికకు డెంగ్యూ వ్యాధి సోకిందని డాక్టర్లు నిర్ధారించినందున వరంగల్ మహానగరపాలక సంస్థ మలేరియా విభాగం ద్వారా వారి ఇంటి తో పాటు చుట్టు ప్రక్కన గల ఇండ్లలో ప్యారత్నం మందును స్ప్రే చేసే విధానాన్ని కార్పొరేటర్ మరుపల్ల రవి పరిశీలించినారు అక్కడ ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ తమ ఇండ్లలోని చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందించాలని కోరినారు ఎక్కువగా మురుగు కాల్వలలో చెత్తాచెదారం వేయడం వలన మురుగునీరు బయటకు పోక అక్కడనే దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని చేకూర్చుతుందన్నందున ప్రజల అనేకమందిఆస్పత్రి పాలవుతున్నారన్నారు ఇట్టి కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ సిబ్బంది గణేష్ ప్రదీప్ రాజు లు ఉన్నారు.



## వాహనాల తనిఖీలో దొరికిపోయిన మొబైల్ దొంగ

### - నిందితుడి అరెస్ట్, నగదు మరియు సెల్ ఫోన్లు స్వాధీనం- గంటల వ్యవధిలోనే మొబైల్ షాపులో దొంగతనం కేసు ఛేదించిన మాచారెడ్డి పోలీసులు- కేసును చాకచక్యంగా ఛేదించిన మాచారెడ్డి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వివరాలు వెల్లడించిన మాచారెడ్డి ఎస్హెచ్ఓ అనిల్, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అంకిరెడ్డిపల్లి తాండ గ్రామానికి చెందిన పిర్యాదిదారుడు గూగులోత్ చందు (తండ్రి: రాములు) మొబైల్ షాప్ మాచారెడ్డి చౌరస్తా వద్ద ఉండగా, తేది 25/26-03-2026 రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి మూడు సెల్ ఫోన్లు మరియు కొంత నగదు దొంగిలించారు. ఈ మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. దర్యాప్తులో భాగంగా ఈరోజు ఉదయం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో, అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అజ్మీర అశోక్ ఏ గణేష్ (వయసు: 29 సంవత్సరాలు) అనుమానాస్పదంగా బైక్పై వస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా, తానే తేది 25-03-2026 రాత్రి సమయంలో గూగులోత్ చందు మొబైల్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి మూడు సెల్ ఫోన్లు మరియు నగదు దొంగిలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుని ఈరోజు కోర్టులో హాజరుపరచడం జరిగినది.

**నిందితుని వద్ద నుండి స్వాధీనం పర్చుకున్న వస్తువులు:**

1.మూడు మొబైల్ ఫోన్లు 2. హెడ్సెట్ 3. కొంత నగదు

ఇట్టి దొంగను చాకచక్యంగా పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ , హోం గార్డ్ భాస్కర్ లను మరియు కేసు విచారణలో ప్రతిభ కనబర్చిన మాచారెడ్డి ఎస్హెచ్ఓ శ్రీ అనిల్ ని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర అభినందించారు.




# వడగండ్ల వానతో పంటలకు భారీ నష్టం

## - రైతులకు భరోసా ఇచ్చిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వాన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పెద్ద మల్లారెడ్డి చెరువు కింద సుమారు ఒక వెయ్యి ఎకరాల్లో సాగు చేసిన వరి పంట పూర్తిగా (100%) నష్టపోగా, మామిడి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది.

ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెంటనే స్పందించి నష్టపోయిన గ్రామాల్లో పర్యటించారు. పంటలు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధిత రైతులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సమావేశమై వెంటనే పంట నష్టం సర్వే చేపట్టి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

నివేదిక అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,**

రైతులు ఎదుర్కొంటున్న ఈ కష్టకాలంలో ప్రభుత్వం వారి వెంటే ఉంటుంది. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. నష్టపోయిన ప్రతి ఎకరాకు సరైన పరిహారం అందేలా కృషి చేస్తాను అని అన్నారు.

రైతులకు అండగా నిలుస్తూ, నష్టపరిహారం త్వరగా అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుతారి రమేష్, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డీసిసి ఉపాధ్యక్షులు గంపప్రసాద్, ఐరేనీ సందీప్, దేవరాజు గౌడ్, గాల్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ సలీం,, భూమా గౌడ్, మహేష్, రాజబాబు గౌడ్ ,లింగ రెడ్డి,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## కల్లు గీత కార్మికుల కుటుంబాల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ భిక్షం

**కోటగిరి ,మార్చి 26, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పని వారి సంఘ ఆధ్వర్యంలో కామ్రేడ్ ధర్మ బిక్షం 15వ వర్ధంతి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం భవనంలో కల్లుగీత కార్మికులు గౌడ కులస్తులు ధర్మబిక్షం గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా గురువారం నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతా పనివారి సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ కళ్ళు గీత కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం గారు కల్లు సొసైటీలు ఏర్పాట్లు గీత కార్మికులకు టిఎఫ్ టి లైసెన్సులు వృద్ధులకు వృద్ధా పెన్షన్ వన పెంపకానికి భూముల కోసం పోరాడిన మహానీయుడు గీత వృత్తిదారుల కోసం తెలంగాణ రాష్ట్ర గీతా పని వాళ్ళ సంఘం స్థాపించిన నాయకుడు తుది శ్వాస ఉన్నంతవరకు గీత కార్మికుల కుటుంబాల కోసమే పోరాడిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం వారి ఆశయ సాధనకై కల్లుగీత కార్మికులందరూ కృషి చేయాలని వారు చూపిన పోరాట బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోటగిరి టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్, గీత పనివార్ల సంఘం మండల నాయకులు బి వెంకట్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజా గౌడ్ , నరేష్ గౌడ్ ,గీతా కార్మికులు ఏ శ్రీనివాస్ గౌడ్, సాయి, కృష్ణ గౌడ్ ,టి శ్రీనివాస్ గౌడ్, ఎం మొలాగౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజీ అగ్రహారంలో వార్షిక క్రీడా దినోత్సవ వేడుక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి రాజన్న సిరిసిల్లలోని జేఎన్టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ యొక్క వార్షికోత్సవం మరియు క్రీడా దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంతో మరియు వైభవంగా నిర్వహించబడతాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్టీయూహెచ్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో విద్యార్థులను ఉత్తేజపరిచి, చదువులోనూ, క్రీడలలోనూ రాణించాలని ప్రోత్సహించారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం క్రీడలు, ఇతర కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నందుకు ప్రిన్సిపాల్ టి. వేణు గోపాల్ వారిని అభినందించారు.

ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని బంగారు పతకాలతో అభినందించగా, వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి, రన్నరప్‌లుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన విభాగాధిపతులలో వీరు ఉన్నారు:

డా. ధీరజ్ సునేప్రా జుజుజు విభాగం)
రంజిత్ (వీజు విభాగం)
భాస్కర్ (జుజుజు విభాగం)
శ్రవణ్ కుమార్ (జూజు విభాగం)
రవి కుమార్ (టిపిఓ)
తిరుపతి ( జ=జ)

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో బోధనా, బోధనేతర సిబ్బంది తమ పూర్తి సహకారాన్ని అందించారు.

విద్యార్థులు ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించి, ఆ కార్యక్రమానికి గొప్ప ఉత్సాహాన్ని చేకూర్చారు. అందరూ ఆ సాయంత్రాన్ని చిరస్మరణీయంగా గడిపారు ఇచ్చట కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూకల సుదర్శన్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నూకల సుదర్శన్ రెడ్డి గెలుపొందారు. గురువారం సూర్యాపేట జిల్లా కోర్టుల సముదాయంలో జరిగిన ఎన్నికలలో నూకల సుదర్శన్ రెడ్డి బాణాల విజయ్ కుమార్ పై 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బాణాల విజయ్ కుమార్ కు 82 ఓట్లు రాగా, నూకల సుదర్శన్ రెడ్డికి 117 ఓట్లు ఫోల్ అయ్యాయి. ఉపాధ్యక్షులుగా పోలేబోయిన నరసయ్య యాదవ్ (106), జనరల్ సెక్రెటరీగా తల్లమల్ల హసేన్, జాయింట్ సెక్రెటరీగా పసల బాలరాజు(118),
స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పత్తిపాక రాధాకృష్ణ, 30 ఇయర్స్ ఈసీ మెంబర్ గా వసంత సత్యనారాయణ పిల్లయ్ యాదవ్( ఏకగ్రీవం)20 సంవత్సరాల ఈసీ మెంబర్ గా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్(134), 2ఇయర్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా బొజ్జ అనిల్(95), మందుల శ్రీనివాస్(92), మీసాల శ్రీనివాస్(126) గెలుపొందారు. కాగా 20 సంవత్సరాల ఈసీ మెంబర్ గా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ అత్యధికం గా 134 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా విజేతలను సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి షఫీ ఉల్లా,



న్యాయవాదులు టేకులపల్లి శ్రీనివాసరావు, బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, సినేపల్లి సోమేశ్వర్, ఫరీదుద్దీన్, కోణం రఘురామయ్య, గుంటూరు మధు, కొక రంజిత్, దయాకర్ రావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్,మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రవేశ పరీక్షల నగారా: పూర్తి షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: రాష్ట్రంలో 2026 సంవత్సరానికి సంబంధించిన వివిధ ప్రవేశ పరీక్షల తేదీలు ఖరారయ్యాయి. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మేనేజ్మెంట్, లా వంటి కీలక కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నతాధికారులు వెల్లడించారు. మే నెలలో వరుసగా ఈ పరీక్షలు జరగనున్నాయి.

**ప్రధాన పరీక్షల తేదీలు:**

ప్రతిష్టాత్మకమైన టీజీ ఈఏపీసెట్ (TGEAPCET) పరీక్షలు మే మొదటి వారంలోనే ప్రారంభం కానున్నాయి.
- టీజీ ఈఏపీసెట్ (BiPC): మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, మెడికల్ విభాగాల పరీక్షలు నిర్వహిస్తారు.
-టీజీ ఈఏపీసెట్ (MPC): మే 9, 10, 11 తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయి.
- టీజీ ఐసెట్ (TGICET): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల కోసం మే 13, 14 తేదీల్లో పరీక్ష ఉంటుంది.
- టీజీ పాలిసెట్ (TGPOLYCET): పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం మే 13న పరీక్ష నిర్వహిస్తారు.
- టీజీ ఈసెట్ (TGECET): మే 15న పరీక్షా తేదీని నిర్ణయించారు.
- టీజీ ఎడ్‌సెట్ (TGEdCET): మే 12న ఉపాధ్యాయ శిక్షణ కోర్సుల కోసం పరీక్ష జరుగుతుంది.
- టీజీ లాసెట్ (TGLAWCET): లా కోర్సుల కోసం మే 18న పరీక్ష ఉంటుంది.
- టీజీ పీజీ ఈసెట్ (TGPGCET): మే 28 నుంచి 31 వరకు నిర్వహిస్తారు.
- టీజీ పీఈసెట్ (TGPECET): మే 31 నుంచి జూన్ 3 వరకు కొనసాగుతాయి.

# సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్





- న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి.
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సంగెం అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, ముందుగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు,
అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.
అనంతరం స్టేషన్‌లో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాలపై రికార్డులను పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నోటిఫికేషన్లు - దరఖాస్తు గడువులు

పరీక్షల తేదీలతో పాటు వివిధ ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తు గడువులను కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది.
-టీజీఆర్‌జేసీసెట్ & కేజీబీవీ అడ్మిషన్లు: మే 3న నిర్వహించనున్నారు.
-టీజీ టీడబ్ల్యూఆర్ఈఐఎస్ సీఓఈ (TGTWREISCOE): ఏప్రిల్ 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది.
-టీజీ డీఈఈసెట్ (TGDEECET): దరఖాస్తుకు ఏప్రిల్ 15 ఆఖరి తేదీ.
-టీజీపీఎస్సీ ఓటీఆర్ (OTR): వన్ టైమ్ రిజిస్ట్రేషన్ గడువు మార్చి 25తో ముగిసింది.
విద్యార్థులు గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. పూర్తి వివరాల కోసం సంబంధిత అధికారిక వెబ్‌సైట్లను సంప్రదించవచ్చు.

# జిల్లా ఏపీసి( డిప్యూటీ కలెక్టర్) కు శుభాకాంక్షలు తెలిపిన డివై ఈవో శ్యాంసుందర్

**తిరువూరు ,నీలగిరి వార్త**

ఎన్టీఆర్ జిల్లా నూతన అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్( డిప్యూటీ కలెక్టర్) గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ రమేష్ కుమార్ ను విజయవాడ ఏపీసి కార్యాలయంలో తిరువూరు డివైఈవో శ్యాంసుందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు



# పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు

- హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- వరంగల్ పరిధి లోని పలు ప్రాంతాల్లో పన్ను వసూళ్లను క్షేత్రస్థాయి లో పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.పన్ను వసూళ్ల పరిశీలన లో భాగం గా గురువారం కలెక్టర్ వరంగల్ పరిధిలోని పోచమ్మ మైదాన్ ఈ-సేవ, చార్ బౌలి, మండి బజార్ ప్రాంతాలో ఆకస్మికం గా తనిఖీలు చేపట్టి పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పోచమ్మ మైదాన్ జంక్షన్ వద్ద గల బల్దియా ఈ సేవా కేంద్రాన్ని సందర్శించి పన్నుల సేకరణ తీరును పి ఓ ఎస్ ద్వారా సేకరిస్తున్న తీరును పరిశీలించారు.ఇప్పటికే రెవిన్యూ అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించినందున వారికి కేటాయించిన పన్నుల సేకరణ డిమాండ్, ఇప్పటివరకు జరిపిన వసూళ్లు, ఇంకా చేయాల్సిన పన్ను వసూళ్ల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పన్నులతో ముడిపడి ఉన్న పెనాల్టీ లను కూడా వసూళ్లు చేయాలని ఎలాంటి రిబేట్ అవకాశాలు లేవని పూర్తి స్థాయిలో పన్ను లు వసూళ్లు చేయాలని ఈ నెల 31 లోగా అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధం గా



పని చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారి రావుల ఆనంద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్ వార్డు ఆఫీసర్ లు బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన

టిఎం హెచ్ డి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 26**

ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన నూతనంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ ను బుధవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలవాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడుగా ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఫర్నిచర్ రంగంలో యువతకు అద్భుత అవకాశం

## - అదనపు కలెక్టర్ మధుమోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఫర్నిచర్ రంగంలో యువతకు అద్భుత అవకాశం: అదనపు కలెక్టర్ మధుమోహన్ .ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలనుకునే యువతకు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ తెలిపారు.గురువారం తన ఛాంబర్‌లో ఈ శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని స్కిల్ ఇండియా కార్యక్రమం కింద యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.
శిక్షణ వివరాలు:
కోర్సు: ఫర్నిచర్ ఇన్‌స్టాలేషన్ మరియు మెషిన్ ఆపరేషన్స్.అర్హత: 10వ తరగతి ఉత్తీర్ణత.
వయస్సు: 16 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి.శిక్షణ కాలం: 3 నెలలు.కోర్సు ఫీజు: రూ. 5000/- మాత్రమే.శిక్షణ కేంద్రం: ఖీఖీూజ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, చీూ× అంబర్‌పేట్, హైదరాబాద్. ఉపాధి అవకాశాలు:
శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మల్టీనేషనల్ కంపెనీలలో (వీచీజం) 6 నెలల పాటు అప్రెంటీస్‌షిప్ అవకాశంతో పాటు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని కలెక్టర్ వివరించారు. కామారెడ్డి జిల్లాలోని అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన




కోరారు.
మరిన్ని వివరాలకు: ఆసక్తి గల అభ్యర్థులు సందేహాల నివృత్తి కోసం ៖ 7673976699 నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ కార్యక్రమంలో టాలెంట్ మేనేజర్ పి. అన విలాసిని, శిక్షకుడు విశ్వనాథ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాట నిలిపివేత: షాపింగ్ కాంప్లెక్స్‌లను బయట వ్యక్తులకు అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల న్యాయమైన పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఎం నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిపై సిపిఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్ ధ్వజమెత్తారు.అక్రమ అరెస్టులు – పోలీసుల అత్యుత్సాహంనిరసన తెలపడం ప్రజాస్వామ్య హక్కు. కానీ, ఇందిరా పార్క్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టాలనుకున్న నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య.మహిళల పట్ల వేధింపులు: పోలీసులు నాయకుల ఇళ్లలోకి చొరబడి, మహిళలను బెదిరించడం, సెల్‌ఫోన్లతో వారి ఫోటోలు తీస్తూ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటు.హక్కుల అణిచివేత: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.



# ధర్మ బిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం





**హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి26):**

హయత్ నగర్ డివిజన్ బంజారా కాలనీలోని దయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో గురువారం దివంగత మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మబిక్షం 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దయ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు బి.మానస గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, నల్గొండ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు సుంకరి మల్లేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, దయ ఓల్డ్ ఏజ్ హోమ్ మరియు వివేర హాస్పిటల్ చైర్మన్ యం. ఉపేందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై దివంగత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమంలోని వృద్ధులు, అనాధలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..“"“ధర్మభిక్షం విద్యార్థి దశ నుంచే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పారు. పాఠశాలలో నిజాం నవాబు పుట్టినరోజు వేడుకలను బహిష్కరించి, విద్యార్థులను చైతన్య పరిచిన ధీశాలి ఆయన. నిజాం రజాకార్ల అరాచకాలను ఎదురిస్తూ తుపాకీ పట్టి సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలిచిన వీరయోధుడు ధర్మభిక్షం“ అని వారు గుర్తు చేశారు. నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచిన ధర్మభిక్షం మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా గెలిచినా సామాన్య ప్రజల మధ్యే గడిపారు“ అని వారు పేర్కొన్నారు.ధర్మభిక్షం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. నేటి తరం రాజకీయ నాయకులు ఆయన క్రమశిక్షణను, ప్రజా సేవ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, మరియు పెద్ద ఎత్తున ధర్మ బిక్షం అభిమానులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**





బాలరామ్ యాదవ్

శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ కి, ప్రజలకి , అధికారులకి, అనధికారులకి, పాత్రికేయ మిత్రులకి కొండాపూర్ డివిజన్ శ్రీ రామ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరాం యాదవ్, సందీప్ యాదవ్ లు శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలకు చెక్

**- హయత్ నగర్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్**

**హయత్ నగర్ నీలగిరి వార్త మార్చి 26**

అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని హయత్నగర్ ఇన్స్పెక్టర్ పి నాగరాజు గౌడ్ సూచించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం హయత్ నగర్ లోని వర్ద్ అండ్ డీడ్ పాఠశాలలో హయత్ నగర్ సిఐ పి. నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ పేరిట విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే ఎలాంటి ప్రమాదాలకు తావు ఉండదని, మద్యం తాగి వాహనాలు నడపవద్దు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్లో వెళ్లరాదని సూచించారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వివరించారు. ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. కార్యక్రమములో ఎస్ ఐ వెంకట్ రెడ్డి, వర్ద్ అండ్ డీడ్ పాఠశాల ప్రిన్సిపాల్ అని ప్రియదర్శిని ,సీనియర్ స్టాఫ్ వెంకటరమణ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# రామలింగేశ్వర స్వామి హుండీ ఏ రూ..9,35070లు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మరో కాశి క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన ఫరూక్ నగర్ మండలంలోని శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి హుండిని గురువారం లెక్కించారు.. గత ఆరు నెలలకు సంబంధించిన స్వామివారి హుండీని లెక్కించగా రూ.935070 లు వచ్చినట్లు ఆలయా కార్యనిర్వాహణాధికారి శివ కుమార్ తెలిపారు.. స్వామివారి హుండీని దేవాదాయ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి,సర్పంచ్ మానస, మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, ఆలయ ధర్మకర్త ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో లెక్కించమన్నారు.. గత సంవత్సరం కంటే ఈసారి స్వామివారి హుండీ ఆదాయం సుమారు లక్ష యాభై వేలు ఎక్కువ వచ్చినట్లు వారు తెలిపారు.. ఈ హుండీ లేకింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు


**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ మూల స్వర్ణ గౌడ్ ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ లోనే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక లలితపారయం ,అంజనేయ స్వామి కీర్తనలు, భరతనాట్యం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ మూల స్వర్ణ గౌడ్, జాయింట్ సెక్రెటరీ కలకుంట్ల గౌతమి, పూల వనజ ముదిరాజ్ సోషల్ వర్కర్, సన్నిల్ల రుక్మిణి మరియు మహిళలు పాల్గొని కార్యక్రమను విజయవంతం చేయడం జరిగింది.




# మేళ్ల వాయి లో సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం

**నాంపల్లి నీలగిరి వార్త మార్చి 26,**



మండలంలోని మెల్లవాయిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం విభాగం నిధులు నుంచి సిసి రోడ్ల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఉప సర్పంచ్ బొడ్డుపల్లి హరికృష్ణ ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీచట్టాన్ని రక్షించుకుందాం " అందరికీ పని కల్పించాలి "వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 26**

మునగాల:మండల పరిధిలోనిఆకుపాముల గ్రామంలో,అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న ఉపాధి హామీచట్టాన్ని రక్షించుకుందామని వ్యవసాయకార్మిక సంఘంజిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు, గురువారం ఆకుపాముల గ్రామంలో ఉపాధి కూలీ పని ప్రదేశాన్ని సందర్శించి ఆయన కూలీలతో మాట్లాడారు ఈసందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పథకం జి రాంజీ వల్ల కూలీలకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,చట్టంలో వచ్చిన అనేక మార్పులు వల్ల కూలీలకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో తీయడం వల్ల కూలీలు ఇబ్బంది పడుతున్నారని నెట్టు సరిగా లేకపోవడంతో ఆ రోజు కూలీలకు ఆబ్సెంట్ అవుతుందని ఆయన అన్నారు,ఈపద్ధతి వల్ల కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు తెలిపారు పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని ఉపసర్వలించాలని ఆయన డిమాండ్ చేశారు,కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించి రోజుకు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య,జిల్లాకమిటీసభ్యులు అరె రామకృష్ణారెడ్డి,ఉపాధి మెట్లు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ 5.64 లక్షలు.

**-ఎంప్టీ డబ్ల్యూ 01 హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో రత్నాకర్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ బట్టల బజార్ రామన్నపేట శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు ఈ ఉండి లెక్కింపును దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ జీవన్ రెడ్డి ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించారు హుండీ ద్వారా ఆదాయము రూ.5 లక్షల 64, వేల 599 వచ్చిందని ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి తెలిపారు ఈ హుండీ లెక్కింపులో ఆలయ వంశంపారంపర్య చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు ,అర్చకులు పరాశరం శ్రీధర్ ఆచార్యులు, ఆలయ మాజీ ధర్మకర్త గందె గోవిందరాజులు ,బూరా సురేష్ ,పోగుల అరుణ, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# వేసవి హెచ్చరిక: వడదెబ్బ తగలకుండా జాగ్రత్త వహించండి!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**



ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త నీల రవీందర్ కోరుతున్నారు. మీ ఆరోగ్యం కోసం ఈ క్రింది సూచనలు పాటించండి:

ఎ దాహం వేయకపోయినా నీరు తాగుతూ ఉండండి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవడం శ్రేయస్కరం.వా తాజా పండ్లు, కూరగాయలు (పుచ్చకాయ, కీరదోస) ఎక్కువగా తీసుకోండి. ఖ తెల్లని లేదా లేత రంగు కాటన్ దుస్తులు ధరించండి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ తప్పనిసరి.య మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు. కాఫీ, టీ మరియు కూల్ డ్రింక్స్‌కు వీలైనంత దూరంగా ఉండండి.“మన ఆరోగ్యం మన బాధ్యత. ఎండల పట్ల నిర్లక్ష్యం వద్దు. సురక్షితంగా ఉండండి.“ నీల రవీందర్, సామాజిక కార్యకర్త.

# ధర్మభిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- సూర్యాపేట జిల్లాకు ధర్మ బిక్షం పేరు పెట్టాలి
- ధర్మభిక్షం కాంస్య విగ్రహాన్ని మినీ ట్యాంక్ బండ్ పై పెట్టాలి-
- నికార్షైన కమ్యూనిస్టు యోధుడు ధర్మ భిక్షంకు ఘనంగా నివాళులు
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, నికార్సైన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. కామ్రేడ్ ధర్మభిక్షం 15వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ధర్మభిక్షం చౌక్ లో ఆయన విగ్రహానికి పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మభిక్షం జీవితం సమాజానికి ఎంతో ఆదర్శమైందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేదల కళ్లల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఆనాడు చదువుకునే పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టళ్లను ఏర్పాటు చేశారని ఆ హాస్టళ్ళలో చదువుకున్న ఎంతోమంది నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. నికార్సైన కమ్యూనిస్టు నాయకుడిగా చట్ట సభలనే ఉద్యమ వేదికగా చేసుకొని అనేక సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని అలాంటి నాయకుడే ధర్మభిక్షం అన్నారు. మహానుబావులను స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చూపిన బాటలో యువత నడువాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాకు ఆయన పేరును పెట్టాలని అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ధర్మబిక్షం విగ్రహాన్ని పెట్టడంతో పాటు గతంలో చెప్పినట్లు




సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ధర్మబిక్షం పేరు పెట్టాలని అదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.దేవిడ కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, డేగల జనార్ధన్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, రేగటి లింగయ్య, దోరేపల్లి శంకర్, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, పెన్గ్రా కృష్ణ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, ఎల్ భద్రయ్య, బైరు వెంకన్న, బైరు శైలేందర్, ట్రైసన్ శ్రీను , అయితే గాని కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు బొబ్బట్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్య తో పాటు మధ్యాహ్నం బొబ్బట్లు పంపిణీ చేయడం జరిగిందని దేవరకొండ పట్టణంలోని ఎంపీపీఎస్ ముత్యాలమ్మ బజార్ ప్రధానోపాధ్యాయులు ఆర్ . ఠాకూర్ అన్నారు. గురువారం పాఠశాలలోని విద్యార్థులకు బొబ్బట్లు పంపిణీ చేశామని తద్వారా విద్యను అందించి వారి ఆరోగ్యం తోపాటు విద్య ను అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వేసవి కాలంలో ఎండలపై తగు జాగ్రత్తలను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ ఠాకూర్, ఉపాధ్యాయులు సొల్మాన్ రాజు , ఫ్రీప్రైమరీస్ ఉపాధ్యాయురాలు ఐ. నవీన, ఆయా టి .రాధమ్మ, ఎండిఎం వర్కర్ ఏ. విజయలక్ష్మి లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సూర్యాపేట లో వెయ్యి సంవత్సరాల జ్యోతిర్లింగ దర్శనం

- పెద్ద ఎత్తున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగ దివ్య దర్శనం ను సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. భారతదేశంలోని జ్యోతిర్లింగాల్లో మొదటిదైన వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని గజని మహ్మద్ ధ్వంసం చేసిన తరువాత అందులోని మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని అగ్ని హోత్రి బ్రాహ్మణులు గోప్యంగా దాచి నేటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగం నేటి వరకు మన కళ్ళకు అందనిది. జ్యోతిర్లింగాలను సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవ వ్రత్ జి, సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆ అదృష్టాన్ని కలిగించారు. ఈ






కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టుకొండ సత్య నారాయణ, కర్నాటి రవి, చల్లా లక్ష్మి ప్రసాద్, చలమల్ల నరసింహ, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్, బుద్ధ బిక్షపతి, సందీప్, బాణాల శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్ భరద్వాజ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక, అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు సూర్యాపేట పట్టణ సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాల పట్ల, ప్రయాణికుల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమనించడం టాక్సీ డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో నిదానంగా నడపాలని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కించవద్దని తెలిపారు. వాహనాలలో ప్రయాణికులు ఏవైనా వస్తువులు మర్చిపోతే బాధ్యతగా వారికి అందజేయాలని లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రత పట్ల ఎదుటివారికి అవగాహన కల్పించడంలో బాధ్యతగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ జాగ్రత్తగా వాహనాలు నడుపుతూ సురక్షితంగా గమనించాలని సూచించారు. నియమ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదయితాయని హెచ్చరించారు.




# ఎస్బిఐ సహకారంతో అందించిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలి

## - సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మార్చి 26/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ప్రాజెక్టు లో యాద్గార్పల్లి -1 అంగన్వాడి కేంద్రం కు పాన్ ఇండియా ా దీ× కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ జ.ా.= లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యంలో పిల్లలకు అవసరమైన అనేక ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా

- ఎల్ఈడీ టీవీ,
- రైస్ కుక్కర్,
- వాటర్ ఫిల్టర్,
- స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు, స్టీల్ కప్పులు, పిల్లలకు సంబంధించిన పలకలు, పుస్తకాలు, పెన్సిల్లు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు.

కార్యక్రమం లో పాల్గొన్న ప్రాజెక్టు అధికారిని. సి. డి. పి. వో రేఖల మమత అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారం తో అందించిన అనేక ఉపకరణాలు అంగన్వాడి కేంద్రానికి చాలా ఉపయోగపడతాయని పిల్లల పోషణ విద్యాభివృద్ధికి చాలా ఉపయోగ పడతాయని మిత్రా హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ వారికి కార్య క్రమంలో పాల్గొన్న రాజీవ్ చౌక్ బ్రాంచ్ మేనేజర్ నరేంద్ర కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం పాల్గొన్న తల్లితండ్రులకు ప్రీస్కూల్ కి తమ పిల్లలను ప్రతీరోజు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ప్రైవేటు స్కూళ్లకు దీటుగా




అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ సిలబస్ నేర్పించబడుచున్నది కావున అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారం తో అందినా ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మిత్రా హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి పాల్గొని పిల్లలకు తినే ప్లేట్లు, వాటర్ బాటిల్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఎస్బిఐ రాజీవ్ చౌక్ బ్రాంచ్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర పిల్లలకు ఎల్ ఈ డి టీవీలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి. హేమా దేవి. అంగన్వాడీ టీచర్లు ఖ. భాగ్యలక్ష్మి, జీ. లక్ష్మి, సత్యలక్ష్మి, ాఎ. నాగూర్ బి హెల్త్ డిపార్ట్మెంట్, ఆయమ్మలు ప్రీ స్కూల్ పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఎస్ ఆర్ డిజి,స్కూల్ లో అంబరాన్నంటిన గ్రాడ్యుయేషన్ సంబరాలు

**నీలగిరి వార్త/ మార్చి 26/ నల్గొండ జిల్లా ప్రతినిధి:బందనకంటి శంకర్**

మిర్యాలగూడ వినోభానగర్లోని ఎస్.ఆర్ డిజి, స్కూల్లో యూకేజి విద్యార్థుల (గ్రాడ్యుయేషన్ సంబరాలు అంబరాన్నంటాయి ఈ శుభతరుణంలో విద్యార్థులు బంగారు భవిష్యత్కు బాటలు వేసే మొదటి మెట్టును విజయ వంతంగా పూర్తి చేసిన విద్యార్థులను అభినందిస్తువారి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని "ప్రిన్సిపాల్ డా. డాక్టర్ జానీ విద్యార్థుల ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్య కార్యక్రమంలో క్రమంలో జోనల్ జో ఇంచార్జ్ స్నేహలత (పిన్సిపాల్ డాక్టర్ జి జానీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మానవజన్మ అద్భుతమైంది

- విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి
- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి - మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మానవజన్మ అద్భుతమైందని విద్యార్థిని, విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులను, ఉపాధ్యాయు లను గౌరవించినప్పుడే జీవితానికి సార్ధకత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో గురువారం ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేపటి పౌరుల నిర్మాణం వ్యాఖ్యాత, భారతదేశ ప్రఖ్యాత వక్త, శ్రీ వేణు కళ్యాణ్ ప్రత్యేక కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి పెట్టి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యార్థుల్ని ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు ఎలా మార్గ నిర్దేశం చేయాలి, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ ద్వారా వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు ప్రముఖ వైద్యులు వూర రామ్మూర్తి యాదవ్, ఈద




ప్రవీణ్, బైరు శైలేందర్ గౌడ్, ఎస్ ఎల్ ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4 న జరిగే నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి సదస్సును జయప్రదం చేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండలో ఏప్రిల్ 4వ తేదీన జరుగు నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి సదస్సు జయప్రదం చేయాలని కార్మిక సంఘం నేత హనుమంతు వెంకటేష్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు పొట్టెపాకు మురళీకృష్ణ కార్మికు లకు పిలుపునిచ్చారు. గురువారం వారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలు కాలరాసే విదంగా కార్పొరేట్ సంస్థలకు అనుకులంగా వ్యహరిస్తూ ఉందని అన్నాడు. కార్మికులు పోరాడి సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను తీసీకోచింది. వాటికి వ్యతిరేకంగా పోరాఆడాలని అన్నారు. ఈ సదస్సు ను అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి నాయకులు ఎండి ఇలియాస్ సల్మాన్ రాజు తాపిసంగం అధ్యక్షులు సిరా ముని రాములు ప్రధాన కార్యదర్శి జింకల మధు ఆటో ట్రాలీ సంఘం అధ్యక్షులు బాధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ డిపో నుండి శిరసనగండ్లకు ప్రత్యేక బస్సులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండలం శిరసనగండ్ల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి జాతర సందర్భంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి స్వామివారి కల్యాణోత్సవం, మరియు రథోత్సవం సందర్భంగా దేవరకొండ, డిండి బస్ స్టేషన్ల నుంచి ప్రయాణికుల రద్దీ కనుగుణంగా బస్సులు నడపనున్నట్లు తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అక్రమ దత్తతలపై కఠిన చర్యలు తప్పవు ఎస్పి శరత్ చంద్ర పవర్

నీలగిరి వార్త/ మార్చి 26 / నల్గొండ జిల్లా ప్రతినిధి : శంకర్

అక్రమ దత్తత కేసు ఛేదన.. పసికందు సేఫ్!బి
వెలుగులోకి వచ్చిన అక్రమ శిశు విక్రయ కథనంపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్..
ఎస్పి ఆదేశాలతో త్రిపురారం ఎస్సై కైగూరీ నరేష్ వర్మ ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్...
అక్రమంగా దత్తత తీసుకున్న వారిని అదుపులోకి తీసుకున్న త్రిపురారం పోలీసులు...
కథనం వచ్చిన 24 గంటల్లోనే కేసును ఛేదించి పోలీసుల వేగవంతమైన చర్యలు...
పసికందును సురక్షితంగా రక్షించి నల్లగొండ జబౌజ కేంద్రానికి తరలింపు...
బాధిత కుటుంబానికి ఊరట...
త్వరితగతిన స్పందించి పసికందును రక్షించిన లిత్రిపురారం పోలీసులకు,జర్నలిస్ట్ లకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన బాధితులు....



# 20వ వార్డు లో సిసి రోడ్ల పనులు పర్యవేక్షించిన చైర్పర్సన్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులోని అంతర్గత రోడ్లను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పున్నశైలజ వెంకటేశ్వర్లు మునిసిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 20 వార్డు తో పాటు పట్టణంలోని అన్ని అంతర్గత ప్రధాన రోడ్లను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ రాజు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు

దేవరకొండ నీలగిరి వార్త


దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన రవి కుమారుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసచారి అనే విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలోని ప్రముఖ పాఠశాలల విద్యార్థులను సేకరించిన ఆర్థిక సహాయాన్ని గురువారం శ్రీనివాసాచారి కుటుంబ సభ్యులకు నారా మోని జంగయ్య గీత ముసిని అంజన్ అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తన కుమారుని బాగు కోసం అందించిన ప్రతి రూపాయి ఆశీర్వాదంగా స్వీకరిస్తున్నామని తెలిపారు. మీ అందరి సహకారం ఆశీర్వాదంతోనే తన కుమారుడు నిండు నూరేళ్లు బ్రతకాలని కోరుకుంటూ అందించారని తెలిపారు.



# హుస్సేన్ నాయక్ తండ్రి సంస్మరణ సభలో పాల్గొన్న బిజెపి రాష్ట్రనాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 26

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కు పితృవియోగం పట్ల బిజెపి నాయకులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్‌లో నిర్వహించిన ఆయన తండ్రి సంస్మరణ సభకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేళంగి రాజు, రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కిష్టయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. హుస్సేన్ నాయక్ తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు ఓరుగంటి కిట్టు, కోదాడ మండల అధ్యక్షులు గాధరి పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ప్రారంభం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

శ్రీ రామనవమి వేడుకలలో భాగంగా జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్లో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహో త్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 49వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నుండి శనివారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్లోని కళ్యాణ మండపం వరకు భక్తుల సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువ చ్చారు. పోతుగంటి మనోహర్ మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు. నేడు అలంకార్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహక కమిటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్







ఉపాధ్యక్షులు కాసం జగన్ గుడిపాటి సురేష్ సంయుక్త కార్యదర్శి లు పోతుగంటి మనోహర్ బూర్ల మధు, వందనపు రజినీకాంత్ జూలకంటి ఉదయ్ నడిపల్లి ప్రవీణ్, మహంకాళి రమేష్ ,గుడిపాటి రమేష్ ,యామ లక్ష్మీనారాయణ, వీరవేల్లి విజయ శంకర్, గుండా శంకర్ ,పాలవరపు రంగనాథ్ , తోటశ్రీనివాస్ ,మురారి, శెట్టి శ్రీధర్, గరిణె ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామఅభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తాం. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

మార్చి 26

మునగాల:మండలపరిధిలోని నర్సింహా పురం గ్రామంలో. నర్సింహాపురం నుంచి ఆర్లెగూడెం, రోడ్డు కు. ఇరువైపులా,ఉన్న కంపచెట్లను. పెంట దిబ్బలను. జేసీబి సహాయంతో,గ్రామ పంచాయతీ పరిధిలోని వైకుంఠదామం వరకు శుభ్రం చేయిం చడం జరిగింది. అలాగే నర్సింహా పురం, నుంచి రామాపురం ( కె) కట్టకొమ్ము గూడెం. రోడ్డుకు ఉన్న కంపచెట్లను తొలగించడం.జరిగింది.ఇలా కంపచెట్లతో ఉండటంవల్ల ఆయా గ్రామాలకు వెళ్లే వాహన దారులకు.ద్విచక్ర వాహన దారులకు ఇబ్బందులు తొలగిపోతాయి అని. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో. వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించామని. రాబోయే వేసవి కాలంలో ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని. అలాగే ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగాఉపయోగించుకోవాలని. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని అలాగే ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. అన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి.ప్రజలంతా భాగస్వామ్యం కావాలని.అలాగే. దాతలు ముందుకు వచ్చి గ్రామంలో సీసీ కెమెరాలు . గ్రంథా లయం. ఇతరత్రా సౌకర్యాల కల్పనకు సహకరించాలని కోరారు, ఈకార్య క్రమంలో ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్.వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా. మీసాల బిక్షం.గ్రామపంచాయతీ కార్యదర్శి.వెంకటేశ్వర్లు. గ్రామస్తులు. వీరబోయిన వినోద్, కిన్నెర శ్రీను.సంద్ర లింగయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బాల్యంలో చదివే జీవితానికి వెలుగు

- చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి, ఇష్టంగా చదవాలి
- మునగాల సీ.ఐ. డి రామకృష్ణారెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:

మార్చి 26

మునగాల:ప్రతివిద్యార్థి బాల్యంలో చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి చదువు కుంటేనే జీవితంలో సుఖ సంతోషంతో జీవించవచ్చు అని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు, గురువారం స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల నందు బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బాలల హక్కుల రక్షణకు అనేక చట్టాలు తెచ్చిందని వీటి ద్వారా బాల్య వివాహాల నివారణ, అనాథ బాలలను గుర్తించి పునరావాసం కల్పించడం, బాలలపై లైంగిక వేధింపులు అరికట్టడం, మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలు బారిన పడకుండా కాపాడడం, మొదలగునవి ఈచట్టాల ద్వారా చేయవచ్చు అని,అందుకు చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు, అదేవిధంగా నేటి విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనిఫలితంగా బంగారు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్నారు, కాబట్టి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి,



కష్టపడి చదివి ప్రతి ఒక్కరూ ఉన్నత ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బాలల హక్కుల సంరక్షణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పాఠశాలఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేవెల్లి లో వైభవంగా శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం

నాంపల్లి నీలగిరి వార్త మార్చి 26,

మండలంలోని రేవల్లి గ్రామంలో గురువారం జరిగిన శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా వైభవంగా రథోత్సవం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కట్న కానుకలు సమర్పించారు. భక్తులు స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం యువకులు, పెద్దలు, చిన్నారులు కలిసి ఇరువైపుల రథాన్ని లాగారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారీ బ్రహ్మోత్సవాలు వీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె,లింగారెడ్డిఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ ఉప సర్పంచ్ వంగూరి సాయిలు, పూజారిశ్రీ పాలసాయికృష్ణ శర్మ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా రామయ్య పెళ్లి

- ముస్తాబవుతున్న కోదండరామ స్వామి ఆలయం....

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 26

మునగాల:శ్రీరామనవమి పురస్కరించుకుని కోదాడలోని కోదండరామస్వామి దేవాలయ కళ్యాణ మండపం నూతన శోభను సంతరించుకుంటోంది. ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్,లు స్వయంగా పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను ముమ్మరం చేశారు. మండప ప్రాంగణాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న స్వామివారి కళ్యాణ మండపంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.





# మిల్స్ కాలని ఎస్సై సస్పెండ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



వరంగల్ జిల్లాలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్‌ను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.ఐపై వచ్చిన ఆరోపణలు అధికారుల విచారణలో రుజువుకావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.ఇదే పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న మరో ఎస్సై కూడా సివిల్ విషయాల్లో జోక్యం చేసుకుంటూ.తన పర్సనల్ నంబర్ నుండి ఫోన్ లు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం.

# బీరన్నకుంటలో భారీగా పేలుడు పదార్థాల పట్టివేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఇంట్లో అక్రమంగా పేలుడు సామగ్రి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్.రూ.21,450 విలువైన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, అమ్మోనియం నైట్రేట్ సీజ్.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు.తదుపరి విచారణ కోసం నిందితురాలిని అజాం జాహి మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగింత.



# ఘనంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ నగరంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన పురస్కరించుకొని చిరంజీవి రాష్ట్ర అధ్యక్షులు కొయ్యడ ప్రభాకర్ అలియాస్ కరాటే ప్రభాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ఒక మంచి సంకల్పంతోటి ప్రాణం పోయే పరిస్థితిలో రక్తం అవసరమనే గుర్తించి చిరంజీవి బ్లడ్ బ్యాంకు ద్వారా ఎన్నో లక్షల మందికి ప్రాణదానం చేయడం జరిగినది రక్తదానం అంటే ప్రాణదానమని గుర్తించి తన అభిమానులే కాకుండా చాలామంది చిరంజీవి బ్లడ్ బ్యాంకు ద్వారా తమ రక్తాన్ని అందజేసి ఎంతో మందికి రక్తంలో అందుబాటులో ఉంచి ప్రాణాలు కాపాడుతున్న ఈ మంచి కార్యక్రమంలో ఏర్పాటు చేసినందుకు కరాటే ప్రభాకర్ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కి ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదిస్తూ రానున్న రోజుల్లో ప్రపంచానికే గర్వించదగ్గ మహానటుడు కావాలని చిరకాల వాంఛ ఆయన ఆస్కార్ అవార్డును చేత బోనాలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ రామ్ చరణ్ కుటుంబ సభ్యులతో పాటు ఎంతోమంది ప్రాణాల ప్రదాత అంజనీ పుత్రుడు కొణిదల శివశంకర వరప్రసాద్ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగినది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చారిత్రాత్మక దేవాలయాలపై దేవాదాయ శాఖ నిర్లక్ష్యం







- అభివృద్ధికి నోచుకోని రంగశాయిపేట రామాలయం.
- దేవాలయ భూముల లెక్కలు చూపని ట్రస్టీ బాధ్యులు.
- ఏడాదైనా లెక్కించని హుండీ.
- ఈవో నిర్లక్ష్యానికి నిదర్శనం
- ప్రశ్నించిన బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లూరి యోగానంద్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రంగశాయిపేట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూముల ద్వారా వచ్చిన ఆదాయ లెక్కలు చూపించకపోవడంలో ఆంతర్యం ఏమిటని బిజెపి రాష్ట్ర నాయకులు, రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల చారిత్రక శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ గత ఏడాది శ్రీ రామనవమి సందర్భంగా భక్తులు వేసిన కానుకల హుండీని ఈ సంవత్సరం ఇప్పటివరకు కూడా లెక్కించకపోవడంలో ఈవో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. దేవాలయ ఆదాయ, ఖర్చుల వివరాలను ప్రజలకు ఎందుకు తెలియజేయలేదని అన్నారు. దేవాలయానికి సంబంధించిన పెనుగంచిప్రోలు, తీగరాజుపల్లిలో గల భూముల ద్వారా వచ్చిన ఆదాయ లెక్కలు కూడా చూపించకపోవడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. ఇట్టి విషయాల పై ధర్మకర్తలు ప్రశ్నించాలని యోగానంద్ కోరారు. శ్రీ సీతారాముల కళ్యాణ కరపత్రంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్ పేరును ఎందుకు పెట్టారని, అలా అయితే బొలుగొడ్డు సారయ్య, మున్నీ ఆరిఫ్, కొడిపాక సాంబయ్య మొదలైన మాజీ కార్పొరేటర్ల పేర్లు ఎందుకు పెట్టలేదని యోగానంద్ ప్రశ్నించారు. కొందరు స్వార్థంతో వ్యవహరించడం వల్లనే రంగశాయిపేటలోని చారిత్రక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి చెందడంలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా దేవాలయ అభివృద్ధిలో నిజాయితీగా పనిచేస్తూ అందరి సహకారం తీసుకోవాలని యోగానంద్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కత్తి ఎల్లాగౌడ్, కొడిపాక నిరంజన్, నరేష్, రఘు, శ్రీకాంత్, వినయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోటలో కొండా సుస్మిత పటేల్ జన్మదిన వేడుకలు

- భవిష్యత్తులో ప్రజలకు సేవచేసే ప్రజాప్రతినిదిగా అవకాశం భగవంతుడుకల్పించాలి.
- కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఖిల్లా వరంగల్ కొండా దంపతుల రాజకీయ వారసురాలు కొండా సుస్మిత పటేల్ ( చిట్టక్క) జన్మదిన వేడుకలు 37వ డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఆధ్వర్యంలో తూర్పు కోట హనుమాన్ సెంటర్లో మరియు పడమర కోట చమన్ సెంటర్లో యూత్ నాయకులు నలిగంటి అభిషేక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పేదలకు చీరలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, 38 వ డివిజన్ కార్పొరేటర్ భైరబోయిన ఉమా దామోదర్ లు పాల్గొని మాట్లాడుతూ నిత్యం పేదల పక్షాన ఉంటూ అందరికి సేవ చేసే ప్రజా నాయకురాలు కొండా సుస్మిత పటేల్ అని అన్నారు గత 35 సంవత్సరాలనుండి ప్రజల్లో ఉంటూ ఎందరికో అండగా నిలిచినా కొండా దంపతుల రాజకీయ వారసులుగా రాబోయే కాలంలో ఎమ్మెల్యే గా గెలిచి పేదలకు సేవచేసే అవకాశం ఆ భగవంతుడు కలిపించాలని, ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో చేసుకొని ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ సంగరాబోయిన చందర్, బెడదా వీరన్న,అరసం రాంబాబు, కర్ణాకర్,శివన్న, బంగారి శ్రీనివాస్, ప్రవీణ్, లత, ముఖబ్బీర్, నలిగంటి అభినవ్, శ్రీను,చుక్క రాజు, రాజేష్, మధుకర్, బోలెషా, రాంబాబు,ప్రతాప్,ఏలీషా,కుమార్,రాజమల్లు,ఐలయ్య, ,వీరన్న,బోయిని సారంగపని, పోశాల సారంగపాణి,లతో పాటు స్థానిక ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచం మైదాన్ జంక్షన్లో కొండా సుస్మితా పటేల్ జన్మదిన వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కొండా సుస్మిత పటేల్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ పోచమ్మ మైదాన్ జంక్షన్ లో కొండా సుస్మిత పటేల్ జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా సుస్మిత పటేల్ కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ జిల్లాలో పలు సాంఘిక సేవా కార్యక్రమాలు పేదలకు అండగా ఉంటూ తోచిన విధంగా సహాయం చేస్తూ నిత్యం ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ఉన్నారని అన్నారు మరెన్నో జన్మదినాలు జరుపుకొని రాజకీయంగా ఎదగాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, మహ్మద్ వాసిం, దామెర రాజ్ కమల్,కత్తెర శాల వేణుగోపాల్, భాషాపాక సదానందం, కార్పొరేటర్లు బసవరాజ్ కుమార్ స్వామి, సోమిశెట్టి ప్రవీణ్,బాల్నే సురేష్, మహమ్మద్ ఫుర్ఖాన్, చింతాకుల అనిల్, కావేటి కవిత, ముష్కమల్ల అరుణ సుధాకర్, భైరబోయిన



ఉమాదామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, పోషాల పద్మ స్వామి, పల్లం పద్మ రవి, మాజీ కార్పొరేటర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగిన అయ్యగారు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సర్పంచ్ వేధింపులతో వేద పండితులు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి నికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్ గ్రామంలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్ తౌర్రి పద్మ వ్యవహారశైలి తీవ్ర వివాదాస్పదంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గత 35 ఏళ్లుగా గ్రామ రెవెన్యూ పరిధిలోని‘వన్ మెట్టు‘వద్ద శ్రీరామ నవమి కళ్యాణ వేడుకలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది.అయితే ప్రస్తుత సర్పంచ్ పాలకవర్గంతో చర్చించకుండా,ఏక పక్షంగా వేదికను మార్చాలని నిర్ణయించడం గ్రామస్తుల ఆగ్రహానికి కారణమైంది.ఉగాది పంచాంగ శ్రవణం సందర్భంగా ఆలయ పురోహితులు వెంకన్నచార్యులుతో సర్పంచ్ పద్మ గొడవకు దిగడం,వారిని అవమానించడం జరిగిందని,సర్పంచ్ వేధింపుల వల్ల తీవ్ర మనస్తాపానికి గురైన వెంకన్నచార్యులు పురుగుల ముందు తాగడం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. ప్రస్తుతం ఆయన ఓ ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు.నేను చెప్పించే శాసనం అంటూ సర్పంచ్ గ్రామ ప్రజలను బెదిరిస్తున్నారని, సంప్రదాయాలను తుంగలో తొక్కడం సరికాదని అదే గ్రామానికి చెందిన మూడవ వార్డు సభ్యులు తౌర్రి లక్ష్మణ్ యాదవ్, గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకన్నచార్యుల వైద్య ఖర్చులన్నీ సర్పంచే భరించాలని,శ్రీరామ నవమి కళ్యాణాన్ని పాత పద్ధతిలోనే,దచ్ మెట్టు వద్దే నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సర్పంచ్ పై కలెక్టర్ వెంటనే చర్యలు చెపట్టాలని వారు కోరారు.

# జూదం జీవితాలను చిన్నాభిన్నం చేస్తుంది

- అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జూద స్థావరంపై మెరుపు దాడి: ఏడుగురు పట్టివేత
- జిల్లాలో అక్రమ పేకాట స్థావరాలపై నిఘా కొనసాగుతోంది
- చట్టపరమైన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జూదం అనేది కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదు, అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే సామాజిక మహమ్మారి. క్షణికానందం కోసం జూదానికి బానిసలైతే, అది అప్పుల ఊబిలోకి నెట్టి, చివరికి ఆత్మహత్యల వంటి దారుణమైన పరిణామాలకు దారితీస్తుంది. ప్రజలు, ముఖ్యంగా యువత ఇటువంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన పౌరులుగా తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు“ అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.

నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్రుల్లాబాద్ గ్రామంలో అక్రమంగా జూదం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు, ఎస్సై పి. రాఘవేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద



నుండి రూ. 9,280 నగదుతో పాటు, ఏడు మొబైల్ ఫోన్లు మరియు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్ట వ్యతిరేక పనులు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని పోలీస్ శాఖ కోరుతోంది. అక్రమ కార్యకలాపాల గురించి వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డైల్ 100 కు ఫోన్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతులు మీదుగా నూతన డైరీ-2026 ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా ఉద్యోగుల జేఏసీ సంబంధించిన రెండవసారి ముదిరించినందుకు గాను జిల్లా కలెక్టర్ జేఏసీ అధ్యక్షులకు మరియు జేఏసీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప అధ్యక్షుడు అరుణ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ఉప అధ్యక్షులు అనసూయ,మునీర్,ఇక్రమ్, సంయుక్త కార్యదర్శి నగేష్ , మహిళ సంయుక్త కార్యదర్శి అనిత జేఏసీ కార్యవర్గ సభ్యులు మహేష్, పరమేశ్వరి, తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.



# సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు

- డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంప ప్రసాద్ కు సన్మానం
- కామారెడ్డి రక్తదాత సమూహం ఆధ్వర్యంలో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన గంప ప్రసాద్ ను రక్తదాతల సమూహ సభ్యులు సన్మానించి అభినందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్,అధ్యక్షులు జమీల్ అహ్మద్ లు మాట్లాడుతూ సేవతోనే రాజకీయ పదవులకు గుర్తింపు వస్తుందని,కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా గంప ప్రసాద్ ఎన్నో రక్తదాన సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేయడమే కాకుండా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాలను విజయవంతం చేయడం కోసం పనిచేయడం జరిగిందని, సామాజిక సేవ చేస్తున్న వ్యక్తులకు రాజకీయ పదవులు రావడం అభినందనీయమని దీనికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు



తెలియజేస్తాను.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,పర్ష వెంకటరమణ, సలహాదారులు జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

# నాటక కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- టీయూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాచీన నాటక కళలు కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నాటక రంగ కళాకారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాట్య కళామండలి (గుండన్నపల్లి) ఆధ్వర్యంలో జరిగిన వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి నాటక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. గత 32 ఏళ్లుగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా నాటక ప్రదర్శనలు నిర్వహిస్తూ కళను బ్రతికిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ నాటకంలో పుప్పాల దేవయాచార్యులు (నారదుడు), వేములవాడ దుర్గయ్య చారి, చందనం జగన్ చారి, పుప్పాల శ్రీనివాసచారి, సనుగుల నాగభూషణం, శానకొండ మల్లేశం చారి, వేములవాడ శంకరయ్య చారి, మద్రిపల్లి శ్రీనివాసాచారి, నేరెళ్ల రవి వంటి సుమారు 20 మంది కళాకారులు తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్ మరియు నాట్య కళామండలి సభ్యులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలోనీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫీ) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై, అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,

అనారోగ్యం, ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడటం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని ఆయన అన్నారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి వారికి భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ విధానం.

అవసరమైన సమయంలో సహాయం అందించడమే నిజమైన పాలన” అని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు సహాయం అందేలా అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు 36 లక్షలు 96 మంది బాధితులకు ఈ చెక్కులు అందించామని, భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా తన వంతు కృషి కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అలాగే ముందు ముందు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు బాధితుల ఇంటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, పార్టీ



కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మరిమడ్ల అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మరిమడ్ల అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రగతి ప్రణాళికలో పోషకాహార మిషన్ లో భాగంగా సూపర్వైజర్ గంగలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పిల్లలు ఎలాంటి పోషకాహారం ఆహారం తీసుకోవాలని పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎంఎస్సి అంగన్వాడి సెంటర్ లెవెల్ మోనిటరింగ్ కమిటీ 11 మంది సభ్యులతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోలా స్వాతి ఉప సర్పంచ్ అక్కనపల్లి శేఖర్ అంగన్వాడి టీచర్లు ఎస్ లక్ష్మి, బీ లక్ష్మి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.



# నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



- రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని పద్మశాలి సంఘం మార్కండేయ నగర్ యందు బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నాట్య కళామండలి గుండన్నపల్లె వేములవాడ కళాకారులచే శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర నాటకము ముగింపు నాటక ప్రదర్శన కార్యక్రమమునకు విచ్చేసిన తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, మాజీ కౌన్సిలర్ గూడూరు మధు, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ,జిల్లా సాంస్కృతిక కళా సంస్థల అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు వారాల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్ మరియు నాట్య కళామండలి నిర్వాహకులందరూ కలసి జ్యోతి వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ముగింపు నాటక ప్రదర్శనను ప్రారంభించారు .అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నాటక కళామండలి వారి ప్రదర్శన



కార్యక్రమము క్రమం తప్పకుండా నిర్వహించడం చాలా సంతోషం. నాటకరంగ కళాకారులను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకొని కళాకారులకు జీవనోపాధి కల్పించాలి. ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరుచున్నాము. ముఖ్యపాత్రదారులు పుప్పాల దేవయాచార్యులు నారదుడు, వేములవాడ దుర్గయ్య చారి ఆత్రియముని ,చందనం జగన్ చారి బ్రహ్మ ,పుప్పాల శ్రీనివాసచారి విష్ణు సనుగుల నాగభూషణం ఆనంద భైరవుడు, శానకొండ మల్లేశం చారి భూదేవి ,వేములవాడ శంకరయ్య చారి లక్ష్మీదేవి, మద్రిపల్లి శ్రీనివాసాచారి శంకరుడు ,నేరెళ్ల రవి అచ్చమాంబ వారితోపాటు 20 మంది కళాకారులు గత రెండు రోజుల నుండి తమ అద్భుత నటనలతో కళలకు జీవం పోసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు అన్నారు నాటక రంగ కళాకారులకు, తిలకించిన ప్రేక్షక మహానుభావులందరికీ రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐపంగిడి పంచాయతీ అభివృద్ధి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి పంచాయితీకి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఇప్పటివరకు రు 4కోట్లు రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపట్టారని గ్రామ కూటమి నాయకులు తెలిపారు గురువారం గ్రామంలో సిసి రోడ్లు పనులను కూటమి నాయకులు పర్యవేక్షించారు. నాయకులు మాట్లాడుతూగ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి కూటమి ప్రభుత్వానికి ప్రజల అభినందనలు తెలియజేస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ మరియు కొవ్వూరు నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్న బాలకృష్ణ చౌటుపల్లి వీర్రాజు జనసేన నాయకులు ఏఎంసీ డైరెక్టర్ కొప్పాక విజయ్ కుమార్ పెరుగు శివ వాసిరెడ్డి వెంకటేష్ మడిచర్ల నాగరాజు పూటి జగదీష్ తన్నేటి నాగేశ్వరరావు రుద్రగిరి వెంకటేష్ రుద్రగిరి పోచమ్మ తోట సుబ్బయ్య మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు



# దళిత క్రిస్టియన్లకు ఎస్సీ ఎస్టీ చట్టం, రాజ్యాంగ రక్షణ, భద్రత కల్పించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు కుల వివక్షత ప్రాతిపదికన దళిత క్రిస్టియన్లకు ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం రక్షణ భద్రత కల్పించే విధంగా సుప్రీంకోర్టు తన తీర్పును పునః సమీక్షించుకోవాలి అని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ విజ్ఞప్తి చేశారు.

శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సాంఘిక వివక్షత రూపుమాపకుండా దళితులు సామాజిక సమానత్వాన్ని సాధించలేరని అన్నారు. వివక్షత అనేక రూపాలలో సమాజంలో ఉందని ఆయన తెలియజేశారు. భారతదేశ వ్యాప్తంగా వివక్షత ఆయా ప్రాంతాలలో ఉన్న చైతన్యాన్ని బట్టి కొనసాగుతోందని అన్నారు కొన్ని ప్రాంతాలలో తక్కువ మోతాదులో ఉన్నప్పటికీ అది దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, ఆర్థిక రాజకీయ సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికి ఆటంకంగా వివక్షత కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. 75 సంవత్సరాల పైగా దేశాన్ని నల్లదొరలు పాలించారు అయినా కులం అడ్డుగోడలు బద్దలు కొట్టలేకపోయారని విమర్శించారు. పాలకులు అగ్రకుల భావజాలాన్ని సమాజం నుండి రూపుమాపటంలో విఫలమయ్యారని ఆరోపించారు. కుల వివక్షత, అణచివేత, వెలి, బహిష్కరణలు, దాడులు హత్యలు అత్యాచారాలు ఉన్నంతకాలం దళితులకు దళిత క్రిస్టియన్లకు చట్టపరమైనటువంటి భద్రత ర క్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పాస్టర్ ఆనందరావు కేసులో దళిత క్రిస్టియన్ కి సంబంధించి గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ ఎస్టీ చట్టం రక్షణ, భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ, ఎస్టీ హక్కులు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే సుమోటో గా పునఃపరిశీలించాలని ఆయన గౌరవ సుప్రీంకోర్టు కు విజ్ఞప్తి చేశారు.

ఆ మేరకు ఆయన ఈరోజు ఒక పత్రిక పర్యటన విడుదల చేశారు

మత మార్పిడి కారణంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనుకబడిన స్థితి మారదని, కానీ హక్కులను మాత్రం కోల్పోవాల్సి రావడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు వల్ల అణగారిన వర్గాలపై మరింత వివక్ష పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో కుల ఆధారిత వివక్ష ఇంకా కొనసాగుతుండగా, అలాంటి వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిన ఈ తీర్పు ప్రజాస్వామ్య విలువలను మరింత పరిపుష్టం చేసే విధంగా లేదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పు బాధిత సామాజిక వర్గాలు కి న్యాయవ్యవస్థపై



గౌరవాన్ని, విశ్వాసాన్ని కలిగించే విధంగా లేదని అన్నారు. అయవ్యవస్థకి దూరంగా బాధ్యత సామాజిక వర్గాలు వెళు తున్నాయని ఇది ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది అప్రజా స్వామిక ఆలోచనలకు మద్దతు ఇచ్చే విధంగా కనిపిస్తుందని అన్నారు. గౌరవ సుప్రీంకోర్టు ఈ తీర్పును పునః సమీక్ష చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సుఘంది చెరువు పనులు ముమ్మరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామం లో గల సుగంధి చెరువు కు మహర్దశ కలిగి పూర్తి స్థాయి లో వినియోగం లోకి తేవాలన్న గ్రామస్థుల ప్రయత్నాలు మెల్ల మెల్లగా పనులు ప్రారంభించారు. పెద్దేవం లో గల ఈ చెరువు కలుషితం అయిపోయి, సుమారు ఐదు సంవత్సరాలుగా వినియోగం లో లేకుండా పోయింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్దేవం లోని ఎన్డీయే నాయకులు పట్టుబట్టటం తో ఇటీవల సుఘంది చెరువు ను శుభ్రం చేయించే పనులు చేపట్టారు. ముందుగా చెరువు లో నిండిన తామర గుర్రపు డెక్క తూడు ను చనిపోయేందుకు చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా చేరువులో తూడు, మట్టిని తొలగించే చర్యలు చేపట్టారు. ఆపై నీటిని బయటకు తోడి వేసి, చెరువును పూర్తి స్థాయిలో వినియోగం లోకి తేనున్నట్లుటీడీపీ నాయకులు శంకరం తెలిపారు. మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి సూచనలతో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సహకారం తో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ మేరకు ప్రొక్లైన్ తో పనులుకు శ్రీకారం చుట్టారు.



# జక్కంపూడి రాజా ని కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ని రాజమండ్రి లో మర్యాద పూర్వకంగా కలిసి తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామ దేవత గార్లమ్మ తల్లి గుడిలో పూజలు అందుకున్న అమ్మ వారి కండువాను వేసి ప్రస్తుత రాజకీయాలపై పలు అంశాలను చర్చించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ,రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ కార్యదర్శి వామిశెట్టి పరమేశ్వరరావు.



# వృద్ధాశ్రమం లో భోజనాలు ఏర్పాటు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి పుట్టిన రోజులు, పెళ్ళి రోజులు వంటి సందర్భాలను ఆడంబరం గా హట్టహాసంగా చేసుకోవటం కంటే వృద్ధాశ్రమాల్లో ను, దివ్యంగుల ఆశ్రమల్లోనూ వారి కి విందు భోజనం ఏర్పాటు చేయటం ద్వారా ఎంతో ఆనందాన్ని పొందవచ్చని తాళ్లపూడి మండల సీనియర్ పాత్రికేయులు, ఆర్య వైశ్య సంఘ మండల అధ్యక్షులు అప్పన రాజా వివాహ దినోత్సవం సందర్భంగా దేవరపల్లి మండలం బందపురం లో గల శ్రీ భారతి వెల్ఫేర్ సొసైటీ అద్వర్యం లోని వృద్ధాశ్రమం లో ఉంటూన్నవారికి ఒక రోజు భోజనాలు ఏర్పాటు చేశారు.




# ప్రజా సమస్యల నమోదుకు ప్రత్యేక సిబ్బంది నియామకం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ప్రజల సమస్యల ను పరిష్కరించటం లో అలసత్వం వహించవద్దని, రీసర్వే కి సంభందించిన విషయాలు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించా లని కొవ్వూరు నూతన ఆర్డీవో ఆనంద్ రావు తాళ్లపూడి మండల రెవెన్యూ సిబ్బంది ని ఆదేశించారు. కొవ్వూరు ఆర్డీవో గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మొదటి సారిగా తాళ్లపూడి తహసిల్దార్ కార్యాలయానికి గురువారం విచ్చేసారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులతో సిబ్బంది తో సమీక్ష చేపట్టారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ తహ- శీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారిని రిసీవ్ చేసుకుని సంబంధిత అధికారి వద్దకు పంపేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ పౌర (ఈ) సేవల ను సచివాలయం లో పొందాలని ప్రభుత్వం ఆదేశించినా ఆ సేవలు అందుబాటు లోకి రాని విషయాన్ని మీడియా నా దృష్టికి తీసుకు రావాలని ఈ కార్యక్రమంలో. తహశీల్ధార్ లక్ష్మీ లావణ్య, సర్వేయర్ సత్యనారాయణ, ఆర్.ఐ రామకృష్ణ, వి.ఆర్.ఓలు, సిబ్బంది హాజరయ్యారు.



# శ్రీ గండి పోశమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం కుమార దేవం గోదావరి గట్టుపై మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రు. 7,52,643 లు వచ్చినట్టు దేవస్థానం కార్యనిర్వహణ అధికారిని వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం ఆలయ చైర్మన్ సుంకవల్లి వెంకటేశ్వరరావు. దేవాదాయ స్పెషల్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు కార్యనిర్వహణాధికారి సిహెచ్ వెంకటలక్ష్మి అధర్యంలో భక్తుల సమక్షంలో హుండీ తెరిచి హుండీఆదాయాన్ని లెక్కించారు. 2025 అక్టోబర్ 27వ తారీకు నుండి 2026 మార్చ్ 26 తేదీ వరకు 5 నెలల హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి వెంకటేశ్వరరావు కమిటీ నెంబర్ కోడూరి సతీష్ గోరిజాల సురేష్ భక్తులు పాల్గొన్నారు.



# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కులు పంపిణీ

## - ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నర్సాపురం మార్చి 26 నీలగిరి వార్తా ప్రతినిధి**


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సి ఎం ఆర్ ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. లక్ష్మణేశ్వరం, సారవ, వై.ఎస్. పాలెం, ఎల్.బి. చెర్ల, తూర్పు తాళ్లు, పెదమైనవానిలంక, వేములదీవి వెస్ట్, వేములదీవి ఈస్ట్ మరియు ధర్భరేవు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం ₹12,28,633/- విలువ గల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేయబడినవి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# తెరపైకి మరో రామాయణ కావ్యం

## వాల్మీకి రామాయణ పోస్టర్ విడుదల

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై మరోసారి ఆవిష్కరించేందుకు సిద్ధమవుతుంది జాతీయ అవార్డు గ్రహీత, దర్శకురాలు భావనా తల్వార్. ఆమె దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'వాల్మీకి రామాయణం'. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. భక్తి మరియు భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా ఉన్న ఈ పోస్టర్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో శ్రీరాముడి పాదాలను చూపించడం విశేషం. 'పర్వతాలు ఉన్నంత కాలం, నదులు ప్రవహించినంత కాలం రామాయణం జీవించే ఉంటుంది' అనే శక్తివంతమైన క్యాప్షన్‌తో ఈ పోస్టర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. చాలా ఏండ్ల తర్వాత భావనా తల్వార్ మెగాఫోన్ పట్టి ఈ సినిమా తెరకెక్కిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తుండగా.. బినోద్ ప్రధాన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైన్ అందిస్తున్నాడు. ఆనంద్ నీలకంఠన్ మరియు చంద్రప్రకాష్ ద్వివేది కథను అందిస్తున్నారు. మరోవైపు ఈ భారీ పౌరాణిక చిత్రం గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# రామ్‌చరణ్ కంటికి స్వల్ప సర్జరీ

## డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చిరు




'పెద్ది' సినిమా షూటింగ్‌లో యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా రామ్ చరణ్ కంటికి గాయం కావడంతో, మెగా కుటుంబంతో పాటు అభిమానుల్లోనూ కొంత ఆందోళన నెలకొంది. అయితే, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఈ సర్జరీ విజయవంతమైంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా డాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ సమయంలో తమకు కలిగిన ఆందోళనను డాక్టర్ తన మాటలతో, పనితనంతో పోగొట్టారని ఆయన వివరించారు.డాక్టర్ సుధాకర్ ప్రసాద్ గారు, చరణ్ కంటికి మీరు ఎంతో నైపుణ్యంతో, సకాలంలో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. తొలుత మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ.. మీరు చెప్పిన మాటలు మా భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని ఇచ్చాయి. సకాలంలో స్పందించి చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు. తండ్రిగా తన కొడుకు ఆరోగ్యం పట్ల ఉన్న శ్రద్ధను, వైద్యుడిపై ఉన్న గౌరవాన్ని ఈ పోస్ట్ ద్వారా చిరంజీవి చాటుకున్నారు. సర్జరీ విజయవంతం కావడంతో రామ్ చరణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. డాక్టర్ల సూచనల మేరకు కొద్దిరోజుల విరామం తర్వాత ఆయన తిరిగి 'పెద్ది' షూటింగ్‌లో పాల్గొననున్నారు. అయితే, మెగాస్టార్ స్వయంగా అప్‌డేట్ ఇవ్వడంతో అభిమానులు ఊపిరి పీల్చుకుని, రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పెద్ది టీమ్ కూడా స్పందించింది. చరణ్ తిరిగి షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టుగా తెలిపింది. గాయం చిన్నదే కావడంతో సినిమా పనులకు పెద్దగా ఆటంకం కలగదని రామ్ చరణ్‌తో పాటు చిత్ర యూనిట్ భావిస్తోంది. ఏప్రిల్ 30న పెద్ది రిలీజ్ కానుండగా.. వీలైనంత త్వరగా షూటింగ్ ఫినిష్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

# రణ్‌వీర్ తదుపరి చిత్రంపై ఆసక్తి

# ఉస్తాద్‌లో పవన్ కళ్యాణ్ ఎంట్రీ అదుర్స్

## ప్రేక్షకుల స్పందనపై హరీష్ కామెంట్స్



పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'సినిమాలో పవన్ ఎంట్రీ సీన్‌పై సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్‌పై హరీశ్ శంకర్ స్పందించారు. ఆయన జీప్‌లో నుంచి రెండుసార్లు దిగడం ఒకే సీన్‌లో చూపించారని కొందరు విమర్శించారు. దీనిపై హరీశ్ స్పందిస్తూ తనకు రెండు ఎంట్రీలు నచ్చాయని అందుకే పెట్టినట్లు తెలిపారు. కొన్నికొన్ని సన్నివేశాల్లో స్వేచ్ఛ తీసుకుంటా. ఉస్తాద్ భగత్ సింగ్‌లో పవన్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని) ఫస్ట్ జీప్‌లో నుంచి దిగుతారు. ఆ సమయంలో ఒక బాడీ పడుతుంటే ఆయన దిగడం చూపించా. ఆ తర్వాత మళ్లీ జీప్ నుంచి జంప్ చేస్తూ కిందకు వస్తారు. ఇదేంటి రెండుసార్లు ఎలా దిగారని కొందరు అన్నారు. అలాంటివి పట్టించుకోను. నాకు రెండు షాట్లూ నచ్చాయి. నేను ఒక షాట్ తీశా. మాస్టర్ ఇంకోటి తీశారు. రెండూ బాగున్నాయి అనిపించింది. నచ్చాయి అంటే లాజిక్‌లను పట్టించుకోను. 'ధురంధర్ 2' కలెక్షన్స్ చూసి నాకు కూడా ఆనందంగానే ఉంది. మీరు గమనిస్తే.. నేను ఉస్తాద్‌లో చూపించిన దేశభక్తిని ఆదిత్యధర్ పూర్తిస్థాయిలో 'ధురంధర్ 2'లో చూపించారు. నా భావాలతో నాకు నచ్చిన సినిమా.. నా చిత్రం కంటే బాగా హిట్ అవుతోంది అన్నప్పుడు ఒకరకమైన ఆనందం ఉంటుంది కదా.. నేను ఇప్పుడు అదే సంతోషంలో ఉన్నాను. మనమందరం సినిమా లవర్స్. ఏ సినిమా విజయం సాధించినా ఆనందమే. ఇన్నేళ్ల నా కెరీర్‌లో చాలా తక్కువ సినిమాలు చేశాను. నేను తొమ్మిది సినిమాలు చేస్తే.. దాదాపు 10 చిత్రాలు క్యాన్సిల్ చేశా. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. స్క్రిప్ట్ కుదరకపోవడం, హీరో చివరి నిమిషంలో క్యాన్సిల్ చేయడం.. ఇలా ఎన్నో ప్రాజెక్టులు చేయలేకపోయా.




'ధురంధర్ 2' బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ స్పై థ్రిల్లర్.. టూ థౌజండ్ క్రోర్ దిశగా దూసుకెళుతోంది. ఈ మూవీ గ్రాండ్ సక్సెస్ తర్వాత రణవీర్ సింగ్ తదుపరి ఏ మూవీ చేయబోతున్నాడన్న ఆసక్తి అందరిలో నెలకొంది. అయితే ధురంధర్ ఊహించని హిట్ తర్వాత పర్హాన్ అక్తర్‌కు హ్యాండిచ్చాడు గల్లీబాయ్. 'డాన్ 3' ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. అంతకు ముందు సౌత్ దర్శకులు ప్రశాంత్ వర్మ, బాసిల్ జోసెఫ్‌తో కొంత కాలం ట్రావెల్ చేసి.. వాళ్ల టైం, ఎనర్జీని వేస్ట్ చేయించి తర్వాత గుడ్ బై చెప్పిన ఎక్స్‌పీరియన్స్ ఈ హీరోది. బోయపాటి శీను, ఎస్ శంకర్ కూడా రణవీర్ సింగ్‌ను సెట్ చేసేందుకు ట్రై చేస్తున్నారట. కానీ రణవీర్ మాత్రం ఓ బాలీవుడ్ దర్శకుడికి కమిటయ్యాడని తెలుస్తోంది. రణవీర్ నెక్ట్స్ జాంబిస్ స్టోరీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. స్కామ్ 1992 అసిస్టెంట్ డైరెక్టర్, లూటేరే సిరీస్ తెరకెక్కించిన జై మెహతా ఈ సినిమాను దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రళయ్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు సమాచారం. లోకతో పాపులారిటీ సంపాదించుకున్న కళ్యాణి ప్రియదర్శన్.. రణవీర్‌తో స్క్రీన్ షేర్ చేసుకోబోతోందట. జులై లేదా ఆగస్టు నుంచి ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుందని బీటౌన్ టాక్.